క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే, ఎంపీ రోడ్ షో

సంజామల: మండల కేంద్రం సంజామలతో పాటు ముక్కమల్ల, కానాల గ్రామాలలో బుధవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ఎన్నికల ప్రచారం, రోడ్ షో నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగ కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు, పెద్దఎత్తున పాల్గొని రోడ్‌షోను విజయవంతం చేయాలని కోరారు.

ప్రజల సమస్యలు తీర్చలేని అసమర్థుడు 'కోట్ల'



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేశ్

డోన్: యాభై ఏళ్ల రాజకీయ చరిత్ర ఉందని చెప్పుకుంటున్న టీడీపీ అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి కుటుంబం పట్టణంలో ప్రజల కనీస సమస్యలు కూడా తీర్చలేక పోవడం దురదృష్టకరం అని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేశ్ అన్నారు. మంత్రి బుగ్గన స్వగృహంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఎద్దుల రాజేంద్రనాథ్ రెడ్డి, దినేశ్ గౌడ్, ఆర్‌ఈ రాజవర్ధన్, మిట్టా రవికుమార్‌లతో కలసి ఆయన మాట్లాడారు. పట్టణంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మంత్రి బుగ్గనపై ఆయన అనుచరులు తప్పుడు ప్రచారానికి పూనుకుంటున్నారని తెలిపారు. పాత ప్రభుత్వాసుపత్రికి చెందిన రూ. 3 కోట్లు దుర్వినియోగం అయ్యాయని అబద్ధాలు చెప్పిన టీడీపీ నాయకుడు మర్రి రమణ గత చరిత్ర ఏమిటో ప్రజలకు తెలుసన్నారు. డోన్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించి అనేక విద్యాసంస్థలు, ఇతర సేవారంగాలకు ఉచితంగా భవనాలు నిర్మించి ఇచ్చిన దివంగత ఎమ్మెల్యే బుగ్గన శేషారెడ్డి పేరు ప్రభుత్వ భవనాలకు పెట్టుకోవడంలో తప్పేముందని ప్రశ్నించారు. గతంలో ఈ ప్రాంతానికి చెందిన టీడీపీ నాయకులు ఏం ప్రజాసేవ చేశారని, జీవించి ఉండగానే వారి పేర్లను కూరగాయల మార్కెట్, ఔట్‌డోర్ స్టేడియం, పలు కాలనీలకు పెట్టారో టీడీపీ నాయకులు సమాధానం చెప్పాలని నిలదీశారు. యాభై ఏళ్లుగా రాజకీయాలు చేసిన కోట్లకు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ అంటే నిర్వచనం తెలియదన్నారు. ఈ నిధులు మురిగిపోతుంటే మంత్రి బుగ్గన పూర్తిగా సద్వినియోగం చేసుకుని యువత కోసం ఇండోర్ స్టేడియ్, క్లబ్ హౌస్, ఏడు పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు నిర్మించిన విషయాన్ని మున్సిపల్ చైర్మన్ గుర్తు చేశారు. మర్రి రమణ గతంలో ప్యాక్స్ చట్టం కింద ఎందుకు అరెస్టు అయ్యారో..రైల్వే ఉద్యోగుల వద్ద పది రూపాయల వడ్డీ ఎందుకు వసూలు చేశారో సమాధానం చెప్పాలన్నారు.

వలంటీర్ల రాజీనామా

కోవెలకుంట్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుస్తూ కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీకి సంబంధించిన 17 మంది వలంటీర్లు మంగళవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఐదవ గ్రామ సచివాలయ పరిధిలో ఆరుగురు, ఒకటి, మూడు సచివాలయాల పరిధిలో నలుగురు, నాల్గవ సచివాలయంలో ఇద్దరు, రెండవ సచివాలయ పరిధిలో ఒక్కరు చొప్పున రాజీనామాలు చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ సయ్యదున్నీసాకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డి గెలుపునకు తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి



వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కరపత్రాలు అందజేస్తున్న కాటసాని జయమ్మ

బనగానపల్లె రూరల్ : పట్టణ పరిధిలోని రంగరాజుపేట, కూరగాయాల మార్కెట్, ఎల్‌బీసీ ఏరియా జమ్మిరెడ్డి కాలనీలలో మంగళవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ, కోడలు మేధాశ్రీరెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే కాటసాని పట్టణంలో చేసిన అభివృద్ధిని వారు ప్రజలకు వివరించారు. ఈ నెల 13న ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయులు కాటసాని గణేష్ రెడ్డి, జస్వంత్‌రెడ్డి, జగదీశ్వరరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, వేనుగోపాల్‌రెడ్డి, శ్రీను, మాబుసా, తిరుపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు ఫ్యాన్ గుర్తును చూపుతున్న కాటసాని మేధాశ్రీరెడ్డి

పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీకి పూర్వ వైభవం

- ఫ్యాక్టరీని పునరుద్ధరించి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాం
- ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

బేతంచెర్ల: నష్టాల ఊబిలో చిక్కుకొని నిలిచిపోయిన పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పునరుద్ధరించి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపామని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఉత్పత్తి సామర్థ్యం పెంచి పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీకీ పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. మండల పరిధిలోని బుగ్గానిపల్లె, బుగ్గానిపల్లె తాండ, సిమెంట్ నగర్ గ్రామాల్లో మంగళవారం మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మంత్రికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రికి మహిళలు హారతులుపట్టి స్వాగతించగా యువకులు గజమాలలతో సత్కరించి స్వాతగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు చాలా శ్రమించాల్సి వచ్చిందన్నారు. పరిశ్రమను మూయించడానికి అడుగు అడుగునా ఆర్బీఐ చట్టం ద్వారా అనుమతులు లేవంటూ అడ్డుతగిలారన్నారు. మర్రి రమణ అనే టీడీపీ నాయకుడు పరిశ్రమ తెరవకుండా ఆటంకాలు సృష్టించాడన్నారు. ఇప్పుడేమో పరిశ్రమలో ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఓట్లు అడగటం సిగ్గు చేటన్నారు. పరిశ్రమను మూయించాలనుకున్న వాళ్లు ఉద్యోగాలు ఇస్తామనడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం 80 వేల టన్నుల సామర్థ్యంతో ఫ్యాక్టరీ నడుస్తోందని, త్వరలో 3లక్షల టన్నులకు పెంచి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అమ్మకు అన్నం పెట్టనివాడు పిన్నమ్మకు బంగారు గాజులు కొనిసానన్నట్లుగా ఉందని డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి తీరు అని ఎద్దేవా చేశారు. సొంత ఊరు లద్దగిరి అభివృద్ధి పట్టని ఆయన మన అభివృద్ధి గురించి మాట్లాడటం ఎంత వరకు సబబు అన్నారు. మనుషుల పేర్లు ఏమోగాని మండలంలోని గ్రామాల పేర్లు అయినా కోట్లకు తెలుసా అని బుగ్గన ప్రశ్నించారు. మంత్రి పర్యటన సందర్భంగా తండా మహిళలు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అంతకుముందు బేతంచెర్ల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ, బలిజ సోదరులతో ఆర్థిక మంత్రి బుగ్గన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ మధు, ఉర్దూ అకాడమీ, స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ డైరక్టర్లు ముర్తుజావలీ, ఖాజా హుసేన్, గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్‌రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ, సర్పంచ్ ఏస్తేరమ్మ తదితరులు పాల్గొన్నారు.



బలిజ సోదరులతో మంత్రి బుగ్గన

నేడు మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారం

ప్యాపిలి: ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి బుధవారం ప్యాపిలి మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తారని వైఎస్సార్ సీపీ మండల నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బూరుగల, కొలుపల్లి, సీతమ్మతండా గ్రామాల్లో మంత్రి ప్రచారం చేస్తారని, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవతం చేయాలని పిలుపునిచ్చారు.

బాబు మేనిఫెస్టో.. ఓ బూటకం!



మంత్రి బుగ్గనకు పూల మాలలు వేసేందుకు పోటీ పడుతున్న అభిమానులు

డోన్ రూరల్ : టీడీపీ అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ మేనిఫెస్టో ఓ బూటకం అని, అవసరమైతే ఆకాశంలో చుక్కల్ని కూడా తెంపిస్తానంటారని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మండల పరిధిలోని మల్లెంపల్లిలో మంగళవారం మంత్రి ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహించారు. గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ఫొటోలేని మేనిఫెస్టోను ఏపీ బీజేపీ ఇన్‌చార్జ్ సిద్దార్థసింగ్ కనీసం ముట్టుకోలేదన్నారు. అటువంటి మెనిఫెస్టోకు ఏమైనా విలువ ఉందా అని ప్రశ్నించారు. చంద్రాబాబు మాయ మాటలు నమ్మలేకనే బీజేపీ దూరంగా ఉందనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు.

'కోట్ల' స్థానికత ఎక్కడో చెప్పాలి

టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి స్థానికత ఎక్కడో చెప్పాలని మంత్రి బుగ్గన డిమాండ్ చేశారు. ఓ సారి డోన్ అంటారు.. మరోసారి ఆలూరు అని చెబుతారు...ఇంకోసారి కోడుమూరు అంటారని ఎద్దేవా చేశారు. దశాబ్దాల రాజకీయ చరిత్ర అని చెప్పుకోవడం తప్పా చేసిందేమీ లేదన్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లెలన్నీ ప్రశాంత వాతావరణంలో ఉన్నాయన్నారు. 'కోట్ల' ఇక్కడికి వచ్చిన రెండవారాలకే ఘర్షణలు, ఆరాచకాలు మొదలయ్యాయని విమర్శించారు. ఇలాంటి వ్యక్తులకు గుణపాఠం చెప్పాలంటే మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా మంత్రి ప్రజలను కోరారు. కార్యక్రమంలో మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, వైస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, సోమేష్‌యాదవ్, జెడ్పీటీసీ రాజ్‌కుమార్ యాదవ్, నంద్యా జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, చిరంజీవి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు



మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ధర్మవరం గ్రామం టీడీపీ కార్యకర్తలు



బుగ్గన అర్జున్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన యువకులు

డోన్ : వైఎస్సార్‌పీలోకి టీడీపీ నుంచి వలసల పరంపర కొనసాగుతూనే ఉంది. మండల పరిధిలోని ధర్మవరం గ్రామానికి చెందిన 30 టీడీపీ కుటుంబాలు మంగళవారం ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. మంత్రి స్వగృహంలో ధర్మవరం గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు తిమ్మారెడ్డి, గొల్ల శ్రీను, బోయ శ్రీరాములు ఆధ్వర్యంలో 30 టీడీపీ చెందిన కుటుంబాల సభ్యులకు మంత్రి బుగ్గన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, నాయకులు శేఖర్‌రెడ్డి, సోమేష్ యాదవ్, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుగ్గన తనయుని సమక్షంలో....

మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి సమక్షంలో మంగళవారం 10 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైఎస్సార్‌సీపీ నాయకుడు మల్యాల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన ఐస్‌బాషా, సీసంగుంతల హరీష్, కామగానికుంట్ల వంశీ, ఊటకొండ కిరణ్, దొరపల్లె మణి, మధు తదితరులకు బుగ్గన అర్జున్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు తిరునాంపల్లె తిరుమల రెడ్డి, మాజీ అధ్యక్షులు సోమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలోకి చేరిన టీడీపీ నాయకులు

మంత్రి బుగ్గనకు మద్దతు తెలిపిన బ్రాహ్మణ కుటుంబాలు

ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి డోన్ పట్టణానికి చెందిన బ్రాహ్మణ కుటుంబాలు మంగళవారం మద్దతు ప్రకటించి ఆశీర్వదించారు. క్లె రఘుపతిశర్మ, క్లె లక్ష్మినారాయణ శర్మ, ప్రహ్లాదశర్మ, విజయ్‌కుమార్ శర్మ, అమకతాడు చలపతి శర్మ, ఏనుగు మర్రి నరసింహ శర్మ, రాఘవ, మెట్టుపల్లె మధుసూధన్ శర్మ, బ్రాహ్మణ మహిళా సంఘం అధ్యక్షురాలు కస్తూరి, పురోహితులు, అర్చకులు వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బుగ్గన, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డి అఖండ విజయం సాధిస్తారని వేదపండితులు తెలిపారు.



మంత్రిని ఆశీర్వదిస్తున్న వేదపండితులు, బ్రాహ్మణ కుటుంబాలు

ప్యాపిలి: మండల పరిధిలోని బోంచెర్వుపల్లి గ్రామానికి చెందిన 25 టీడీపీ కుటుంబాలు మంగళవారం ఆ పార్టీని వీడి రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. మల్లెంపల్లి పర్యటిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సమక్షంలో 25 టీడీపీ కుటుంబాల సభ్యులు వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు.

విస్తృతంగా ఎన్నికల ప్రచారం



ప్రచారం చేస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

డోన్ : వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఎన్నికల ప్రచారం విస్తృతం చేశారు. డోన్ పట్టణంలో ముఖ్య నాయకులు కుటుంబ సభ్యులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం ముమ్మరం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఈ మేరకు మంగళవారం 14, 15 వ వార్డులలో గౌడ కార్పొరేషన డైరెక్టర్ టమటం చిన్నకేశవయ్యగౌడ్, ఆయన సతీమణి, కౌన్సిలర్ టమటం లక్ష్మి, కుమారులు రాఘవేంద్రగౌడ్, కుమార్తెలు సారిక, అనూష, వార్డుల ఇన్‌చార్జ్‌లు శ్యాం, దేవ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కాలనీల్లో పర్యటించారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

వైఎస్ఆర్ కాలనీలో...

20వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ బోయ నాయుడు ఆధ్వర్యంలో ఆ పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టు ప్రసాద్ ఇంటింటి ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు వేసి సీఎం జగన్‌ను మరోమారు ఆశీర్వదించాలని కోరారు. కోఆప్షన్ సభ్యుడు పాతపేట రఫీ ఆధ్వర్యంలో 5వ వార్డులో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

ప్యాపిలి: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్న రాజ్యాన్నే మరోసారి తెచ్చుకుందామని ఆర్థిక మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని నేరేడుచెర్ల, వెంకటాంపల్లి, రామకృష్ణాపురం గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన గడప గడపకు వెళ్లి ప్రజలతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు.



5వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రఫీ



20వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



రహిమానుపురంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

బేతంచెర్ల: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంతో పాటు, గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. రంగాపురం గ్రామంలో నాయకులు రామ మహేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ రాజు, రహిమానుపురం గ్రామంలో సర్పంచ్ ప్రమీలమ్మ, నాయకులు శ్రీనాథ్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ప్రచారం చేశారు. పట్టణంలో మంత్రి బుగ్గన అల్లుడు అనిరుద్ధీన్ రెడ్డి, కౌన్సిలర్లు చింతల నాగిరెడ్డి, షేక్ ముబీనా, హుసేన్‌బీ, శకుంతల, సుశీలమ్మ, అబీదా, నాగజ్యోతి, కోట్ల మధుసూధన్, ఇబ్రహీం, వైఎస్సార్‌సీపీ నాయకులు దస్తగిరి, పెద్దయ్య, సంధాని, మల్లిరెడ్డి, శేఖర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. మంత్రి బుగ్గన చేసిన అభివృద్ధిని ప్రజలకు వారు వివరించారు.



15వ వార్డులో ప్రచారం చేస్తున్న చిన్నకేశవయ్యగౌడ్ కుటుంబ సభ్యులు, నాయకులు

అభివృద్ధిని చూడండి... ఆదరించండి

- రోడ్ షో లో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అవుకు : సీఎం జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో జరిగిన అభివృద్ధిని చూడాలని, మరోమారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రజలను కోరారు. మండల పరిధిలోని లింగంబోడు, వేములపాడు, గుండ్లశింగవరం, అన్నవరం గ్రామాల్లో మంగళవారం ఉదయం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే సాయంత్రం మండల పరిధిలోని చెర్లోపల్లె, రామాపురం, సంగపట్నం గ్రామాల్లో జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎంపీ పోచా అల్లుడు రామేశ్వరరెడ్డి, సోదరుడు శివారెడ్డితో కలిసి ఎమ్మెల్యే రోడ్ షో నిర్వహించారు. ఆయా గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యే కాటసానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం చెర్లోపల్లె గ్రామంలో ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో రామాపురం గ్రామానికి చెందిన చెంచుగాళ్లరాజు, రామసుబ్బయ్య, దేవర మద్దయ్య, వాసు, రాజు, పుల్లయ్య, అంకన్న, మల్లేష్, అవుకు రమేష్, మాకం సుబ్బయ్య, చిన్నా, వెంకటేశ్వర్లు వైఎస్సార్‌సీపీలో చేరారు. అలాగే రామాపురం గ్రామంలో ముఖ్య నాయకుడు సుంకారి రామేశ్వరరెడ్డి ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. అనంతరం రోడ్ షో లో ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ సహకారంతో గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వం చేయని విధంగా ఒక్కో గ్రామానికే నాన్ డీబీటీ, డీబీటీ ద్వారా నేరుగా ప్రజల ఖాతాల్లోకి నగదు జమ చేశామన్నారు. బనగానపల్లె నియోజకవర్గం కేంద్రంలో రూ.22 కోట్లతో ఆసుపత్రిని నిర్మించామని, అలాగే అవుకులో, కోవెలకుంట్లలో కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వ ఆసుపత్రులకు ఆత్యాధునిక సదుపాయాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు వెంకటసుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ తల్లం సుబ్రమణ్యం, నాయకులు చిన్నకంబగిరి స్వామి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, మధనగోపాల్ రెడ్డి, ప్రమోద్ గౌడ్, బందెల రాము, రామారావు, అంజి తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి. చిత్రంలో జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి

అర్ధరాత్రి ఫోన్ చేసినా... అందుబాటులో ఉంటా

ఎన్నో ఏళ్లుగా రామాపురం గ్రామాన్ని ఓ వ్యక్తి పట్టి పీడిస్తున్నాడని, అతని బెదిరింపులకు బయపడే రోజులు పోయాయని ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డి హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ మద్దతుదారులను మరో చెంచా పెద్దాయన పిలుస్తున్నాడు... సందులోకి రావాలంటా బెదరింపులకు పాల్పడుతున్నారని... ఇప్పటికైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని సూచించారు. ప్రజలెవ్వరూ ఆ వ్యక్తి బెదిరింపులకు భయపడవద్దని, అర్ధరాత్రి ఫోన్ చేసిన తాను అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని హామీ ఇచ్చారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

బనగానపల్లె రూరల్ : మండలంలోని పలుకూరు గ్రామం ఎస్సీ కాలనీ, వడ్డెపేటలో మంగళవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి,జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని పలుకూరులో చేసిన అభివృద్ధిని వారు ప్రజలకు వివరించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధికమెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎస్‌వీఆర్ విద్యాసంస్థల అధినేత శనివారపు వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గుండం సురేంద్రారెడ్డి, మండ్ల భూపాల్‌రెడ్డి, కాటసాని పుల్లారెడ్డి, కామిని బాలుడు, వడ్డెరవెంకటేష్, ఉపసర్పంచ్ శివకృష్ణ దస్తగిరి పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గుండం శేషిరెడ్డి, గుండం నాగేశ్వరరెడ్డి



ఉప్పలపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి

కోవెలకుంట్ల: నవరత్న పథకాలతో ప్రతి కుటుంబానికి మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వాసగిరి సాయికృష్ణమూర్తి(లాయర్‌బాబు), వైఎస్సార్‌సీపీ యువనాయకుడు కర్రా తేజవర్ధన్‌రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం పట్టణ శివారులోని ఇందిరమ్మ కాలనీలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం ప్రచారం

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ ప్రసాదరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి మంగళవారం తిమ్మనాయినపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు బాబూజీ, సుబ్బయ్య, కుమార్, శేషఫణిస్వామి, కిట్టయ్య, బాసు, బాలమల్లయ్య, బాలమదార్‌షా, రేవనూరు హుశేన్‌షా, ఓబులేసు, ఎర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

సంజామల: మండల పరిధిలోని ఆర్ లింగందిన్నె గ్రామంలో సచివాలయ కన్వీనర్ అన్నెం శివరామిరెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని మరోమారు గెలిపించాలని ప్రజలను కోరారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మాజీ సర్పంచ్ లాయర్‌బాబు



ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని ప్రసాదరెడ్డి, ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి



ఆర్ లింగందిన్నెలో ప్రచారం చేస్తున్న నాయకులు

అవుకు: మండల పరిధిలోని ఉప్పలపాడులో మంగళవారం వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించిన చల్లా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

వైఎస్సార్‌సీలో చేరిన 200 కుటుంబాలు

అవుకు: మండల కేంద్రం అవుకు ఎస్సీ కాలనీకి చెందిన 200 కుటుంబాలు మంగళవారం జైభీమ్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల దేవరత్నం ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి సమక్షంలో ఎస్సీ కాలనీ వాసులు వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు. వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డి, ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి, వాయునందగౌడ్, ఎస్సీ కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన ఎస్సీ కాలనీ ప్రజలతో కాటసాని రామిరెడ్డి, చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి